# చేసిన పనులకు డబ్బులు ఇవ్వని త్రిపుర వెంచర్ నిర్వాహకులు...

- **మనస్థాపంతో వెంచర్ లోనే ఆత్మహత్య చేసుకున్న లకావత్ రాజు..**

**ప్రజా స్వరం నార్సింగి ఏప్రిల్ 27**

తాను పనులు చేసిన త్రిపురా వెంచర్ వారు డబ్బులు ఇవ్వకపోవడంతో అయిన అప్పులు తీర్చలేక మనోవేదనతో అదే వెంచర్ లోని గెస్ట్ హౌస్ లో వ్యక్తి ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్న ఘటన మండలంలో చోటు చేసుకుంది. రామాయంపేట సీఐ వెంకట రాజు గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం చేగుంట మండలం నడిమి తాండాకు చెందిన లకావత్ రాజు 33san తండ్రి రాములు భార్య లలిత, ఇద్దరు మగ పిల్లలతో నివసిస్తూ స్వంత ట్రాక్టర్ నడుపుతూ జీవనం కొనసాగిస్తున్నాడు. గత సంవత్సరన్నర క్రితం నార్సింగి మండలం భీం రావు పల్లి పరిధిలోని త్రిపురా వెంచర్ లో ట్రాక్టర్ తో పనులు చేయగా, వెంచర్ వారు అప్పటి నుంచి తనకు రావాల్సిన డబ్బులు ఇవ్వకుండా వేధిస్తున్నారు. రాజు తనకు రావాల్సిన బకాయి డబ్బులు రాక పోవడంతో ట్రాక్టర్ ఫైనాన్స్ చెల్లించ లేకపోయాడు. సోమవారం ఉదయం ట్రాక్టర్ ఫైనాన్సర్ లు డబ్బుల కోసం





రాజు ఇంటికి రాగా మనస్తాపం చెందిన రాజు త్రిపుర వెంచర్ వద్దకు వచ్చి బకాయి గురించి అడిగాడు. వెంచర్ వారు డబ్బులు ఇవ్వకపోవడంతో మనస్తాపం చెందిన రాజు త్రిపుర వెంచర్ లోని ఒక కాటేజ్ లోనే తాడుతో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. విషయం తెలుసుకున్న సీఐ, నార్సింగి ఎస్ఐ బీమరి సృజన, చేగుంట ఎస్ఐ చైతన్య వారి సిబ్బందితో కలిసి ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పోస్ట్ మార్టం నిమిత్తం తూప్రాన్ కమ్యూనిటీ ఆసుపత్రికి తరలించారు. బంధువుల ఫిర్యాదు అనంతరం తదుపరి చర్యలు తీసుకుంటామని సీఐ వెంకట రాజు గౌడ్ తెలిపారు.

**కొసమెరుపు:**

రాజు ఆత్మహత్య చేసుకోలేదని, అతనిని వెంచర్ వారే హత్య చేశారని గాయాలను బట్టి అర్థం అవుతుందని బంధువులు ఆరోపిస్తున్నారు.త్రిపురా వెంచర్ వారు ఇలా వెంచర్ లో చాలా పనులు చేయించుకుని సంవత్సరాల తరబడి చెల్లించాల్సిన డబ్బులు చెల్లించకుండా ఇబ్బందులు పెడుతున్నారని, రావాల్సిన డబ్బులు రాక రాజులా ఇంకా చాలా మంది ఆత్మహత్య చేసుకుంటారో, ఎన్ని కుటుంబాలు రోడ్డున పడతాయో అని అక్కడ చేరిన ప్రజలు చర్చించుకోవడం కనబడింది.




## జనాభా లెక్కలపై గణకులకు శిక్షణ

**(ప్రజాస్వరం) ఏప్రిల్ 27**

జనాభా లెక్కలు 2027లో భాగంగా గణకులకు(ఎన్యూమరేటర్లు) మూడు రోజుల శిక్షణ తరగతులు ప్రారంభమయ్యాయి. మాసాయిపేట జిల్లా పరిషత్ హైస్కూల్లో జరుగుతున్న ఈ శిక్షణకు 30 మంది ఎన్యూమరేటర్లు, ఐదుగురు సూపర్వైజర్లు హాజరైనట్లు తహశీల్దార్ జ్ఞానజ్యోతి తెలిపారు. ఫీల్డ్ ట్రైనర్లుగా ఆంజనేయులు, సంతోష్ కుమార్లను నియమించారు. శిక్షణను పూర్తిస్థాయిలో వినియోగించుకుని జనాభా గణనను విజయవంతం చేయాలని కోరారు.

## పంటల్లో సమతుల్యంగా ఎరువులు వాడాలి'

**(ప్రజాస్వరం) ఏప్రిల్ 27**

పంటల సాగులో రసాయనిక ఎరువులు తగ్గించి, జీవ ఎరువులను సమతుల్యంగా ఉపయోగించాలని కేవీకే శాస్త్రవేత్త రవికుమార్ సూచించారు. బొమ్మరం గ్రామంలో జరిగిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడుతూ.. భాస్వరం ఎరువులను అధికంగా వాడితే భూములు చౌడుబారే ప్రమాదం ఉందని హెచ్చరించారు. నేల స్వభావాన్ని బట్టి ఎరువులు వేయాలని రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో స్థానిక రైతులు పాల్గొన్నారు.




## గద్దర్ కుమార్తె వెన్నెలమ్మకు ఘన సన్మానం

- **మెదక్ చర్చి ప్రాంగణంలో శాలువాలతో సత్కారం...**

**సీనియర్ జర్నలిస్ట్ బొందుగుల నాగరాజు....**

**మెదక్ (ప్రజా స్వరం) ప్రతినిధి**

ప్రజా యుద్ధనౌకగా పేరుగాంచిన గద్దర్ గారి కుమార్తె వెన్నెలమ్మ సోమవారం మెదక్‌కు విచ్చేశారు. ఈ సందర్భంగా మెదక్ చర్చి ప్రాంగణంలో మెదక్ గద్దర్, మందుగుల గంగాధర్, సీనియర్ జర్నలిస్ట్ బొందుగుల నాగరాజు శాలువాలతో ఘనంగా సన్మానించారు.వారు గద్దర్ గారి సాహిత్య, సాంస్కృతిక సేవలను స్మరించుకున్నారు...





## మండల వ్యాప్తంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు..

**ప్రజా స్వరం నార్సింగి ఏప్రిల్ 27**

భారతీయ రాష్ట్ర సమితి పార్టీ 25 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు మండల వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రం లోని ఎస్బిఐ బ్యాంకు వద్ద పార్టీ మండల అధ్యక్షుడు మైలారం బాబు, పట్టణ అధ్యక్షుడు తమ్మారెడ్డి విష్ణువర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమం లో మాజీ జడ్పీటీసీ బాణాపురం కృష్ణా రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రత్యేక రాష్ట సాధన కోసం 2001 ఏప్రిల్ 27 న టీఆర్ఎస్ ఇప్పటి బీఆర్ఎస్ పార్టీని స్థాపించి సమైక్య పాలకుల గుండెలలో గుబులు పట్టించారని అన్నారు. 14సం అలుపెరగని పోరాటానికి ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం నిదర్శనమని అన్నారు. కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ ను కెసిఆర్ 10 సం పాటు అభివృద్ధిలో నడిపిస్తే మోసపూరిత హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం హైడ్రా అంటూ హైడ్రామా చేస్తూ, రాజులా బ్రతికిన రైతు బతుకులను ఛిద్రం చేస్తూ, అభివృద్ధి చేయాల్సిన రాష్ట్రాన్ని నాశనం పట్టిస్తున్నారని అన్నారు. బీఆర్ఎస్ పార్టీ లో లబ్ది పొందిన కవిత నేడు బాపు కేసీఆర్ పై నోరు జారడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. ఈ కార్యక్రమం లో నార్సింగి సర్పంచ్ ఆకుల సుజాత మల్లేశ్ గౌడ్, పార్టీ మండల ప్రధాన కార్యదర్శి భూపతి రాజు, మాజీ వైస్ ఎంపీపీ ఆకుల మల్లేశ్ గౌడ్, పెద్ద తాండా అధ్యక్షుడు భాషా నాయక్, నాయకులు బాబీ సేట్, జీవన్, గణేష్, ఓం ప్రకాష్ యాదవ్, రోమాల రాజు, సుదీప్ గౌడ్, గొండా స్వామి యాదవ్, యేమికె నారాయణ, అజయ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## పిచ్చికుక్క స్వైరవిహారం..

- **ఐదుగురికి తీవ్ర గాయాలు ఆస్పత్రికి తరలింపు..**

**ప్రజా స్వరం నార్సింగి ఏప్రిల్ 27**

నార్సింగి మండల కేంద్రంలో పిచ్చికుక్క స్వైర విహారం చేస్తూ ఐదుగురిని కరిచిన సంఘటన మండల కేంద్రంలో సోమవారం చోటు చేసుకుంది. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం కుమ్మరి గల్లిలో ఆడుకుంటున్న ఉన్న చిన్నారిని ఒక కుక్క కరిచి అక్కడి నుంచి చాకలి గల్లీలో వెళ్ళి అక్కడ మరో ముగ్గురిని కరవడంతో తీవ్రంగా గాయపడ్డారు, గ్రామస్థులు కుక్కను పట్టడానికి ప్రయత్నించగా అక్కడి నుంచి పారిపోయింది. వెంటనే తీవ్ర గాయాలైన ఐదుగురి బాధితులను మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి చికిత్స కోసం తీసుకుని వెళ్లారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సమయానికి వైద్య అధికారులు లేకపోవడం, ఎం.ఎల్.టి మాత్రమే ఉండడంతో ఆక్రోశాన్ని వ్యక్తం చేశారు. మండల వైద్య అధికారి (మహిళ) ఆరోగ్య సమస్య వల్ల దీర్ఘ కాలం సెలవులో ఉండడం, మరో వైద్యుడు కూడా సోమవారం సెలవు పెట్టడంతో, సరైన వైద్యులు లేకపోవడంతో కోపాన్ని వ్యక్తం చేశారు. ఆరోగ్య కేంద్రంలో ఒక మహిళా డాక్టరు దీర్ఘ కాలం సెలవులో ఉన్నా, పై అధికారులు ఆమె స్థానంలో మరో వైద్యురాలిని నియమించక పోవడంతో గర్భవతులు, మహిళా రోగులు ఇబ్బందులు ఎదుర్కుంటున్నారని వాపోయారు. ఈ రోజు సమయానికి ఆరోగ్య కేంద్రంలో సరైన వైద్యుడు అందుబాటులో లేకపోవడంతో ఎం.ఎల్.టీ ప్రథమ చికిత్స అందించి మెరుగైన చికిత్స కోసం మెదక్ లోని ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకోవాలని సూచించారు. మెదక్ వెళ్ళడానికి 108 వాహనం కోసం చూడగా నార్సింగి కి చెందిన వాహనం మెదక్ వెళ్లగా వేచి చూడాల్సి వచ్చింది. దాదాపు గంట వేచి చూసిన తరవాత చేగుంట నుంచి 108 వాహనం రాగా అందులో మెదక కు వెళ్లారు. కుక్కల ను నివారించి, వాటి బెడద నుంచి గ్రామ ప్రజలను కాపాడాలని, అలాగే ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో మహిళా ఆరోగ్య వైద్యురాలిని ఏర్పాటు చేయాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.



## తూప్రాన్ మున్సిపల్ లో బి ఆర్ ఎస్ ఆవిర్భావ వేడుకలు.. జండాలా ఆవిష్కరణ...

- **మున్సిపల్ చైర్ పర్సన్ బొంది రజని రవీందర్ గౌడ్...**

**తూప్రాన్ ఏప్రిల్ 27 (ప్రజా స్వరం )**

తెలంగాణా ప్రజల ఆశా జ్యోతి తొలి ముఖ్యమంత్రి పార్టీ వ్యవస్థాపకులు కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు బి. అర్. ఎస్ పార్టీని స్థాపించి 25 సంవత్సరాలు పూర్తి చేసుకొని 26 వ సంవత్సరము లో అడుగుపెడుతున్న సందర్బంగా తూప్రాన్ పట్టణం లో మొదటి వార్డులో ఆవిర్భావ దినోత్సవ పార్టీ జండా ఆవిష్కరణ చేసిన మున్సిపల్ చైర్ పర్సన్ బొంది రజని గౌడ్ ఆమె మాట్లాడుతూ... రాబోయే మూడేళ్ళ లో బి ఆర్ ఎస్ పార్టీ అధికారం లోకి రావడం కేసీఆర్ ముఖ్యమంత్రి కావడం ఖాయం అని ఆమె అన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం పై ప్రజలు విశ్వాసం కోల్పోయారని అభివృద్ధి కావలనంటే కేసీఆర్ రావాలని ఆమె కోరారు తెలంగాణానను అన్నివర్గాలలో ముందుండి నడిపించిన పార్టీ బి. అర్. ఎస్ పార్టీ కావున ఈ రోజు బి. అర్. ఎస్ పార్టీ ఆవిర్భా వ దినోత్సవం సందర్బంగా తూప్రాన్ పట్టణం లో బి. అర్. ఎస్ పార్టీ జెండాను ప్రతి వార్డులో ప్రతి గ్రామం లో ఆవిష్కరించాలని పార్టీ ఆదేశాల తో అంతటా జండా లను ఆవిష్కరణ చేశారాని ఆమె పేర్కొన్నారు మున్సిపల్ ఈ కార్యక్రమం లో చైర్ పర్సన్ బొంది రజిని రవీందర్ గౌడ్ , వైస్ చైర్ పర్సన్ సమత కాశి రెడ్డి కౌన్సిలర్లు చెలిమెల రాములు, సత్యలింగం, ఐలేష్ యాదవ్,నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## మేడ్చల్ అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ (UPHC)ను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ మను చౌదరి

**(ప్రజాస్వరం),మేడ్చల్:**

మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మను చౌదరి సోమవారం మేడ్చల్ పట్టణంలోని అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ (UPHC) ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రి లోని వివిధ విభాగాలను పరిశీలించి, వైద్య సేవలు అందుతున్న తీరుపై ఆరా తీశారు .ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతిరోజూ ఆసుపత్రికి వస్తున్న రోగుల సంఖ్య గురించి అడిగి తెలుసుకున్నారు. రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆదేశించారు, మెడిసిన్ స్టోరేజ్ ఏరియాను తనిఖీ చేసిన కలెక్టర్, అక్కడ ఉన్న మందుల నిల్వలను పరిశీలించారు. ముఖ్యంగా ట్యాబ్లెట్ల గడువు ముగిసే తేదీలను స్వయంగా తనిఖీ చేసి, నాణ్యమైన మందులు మాత్రమే పంపిణీ చేయాలని స్పష్టం చేశారు, ఆసుపత్రి సిబ్బందితో మాట్లాడి వారికి కావాల్సిన వసతుల గురించి అడిగి తెలుసుకున్నారు. రోగులకు మరియు సిబ్బందికి ఉపయోగపడే విధంగా అదనపు వాష్‌రూమ్ (Washroom) సౌకర్యం కల్పించాలని సిబ్బంది కలెక్టర్‌ను కోరారు. దీనిపై స్పందించిన కలెక్టర్ ప్రతిపాదనలు పంపాలని, త్వరలోనే వాష్‌రూమ్ నిర్మాణానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ పర్యటనలో కలెక్టర్ వెంట డిప్యూటీ తహసీల్దార్ అనూష, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ కుమార్, వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది, ఇతర అధికారులు పాల్గొన్నారు.




## ఎల్లంపేట్ లో ఘనంగా టిఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**(ప్రజాస్వరం);మేడ్చల్:**

భారత రాష్ట్ర సమితి ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని మేడ్చల్ మండలం ఎల్లంపేట్ గ్రామంలో నీరుగంటి శ్రీలత రమేష్ యాదవ్ ఆధ్వర్యంలో గులాబీ పార్టీ జెండాను ఎగురవేసి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. పార్టీ జెండాను ఆవిష్కరించి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ మాట్లాడుతూ ఎన్నో ఏళ్ల పోరాటంతో తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం లక్ష్యం నెరవేరిందని ఎంతోమంది ఉద్యమకారుల బలిదానం వల్ల ఏర్పడిన తెలంగాణను కుట్రలు పలోభాలతో ఉద్యమాన్ని ఆపాలని చూశారని రాష్ట్రం ఏర్పడిన తర్వాత కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ ఆర్థికంగా సామాజికంగా ఎంతో అభివృద్ధి చెందిందని అమరవీరుల త్యాగం మరువలేనిదని వారి ఆకాంక్షల సాధనే ధ్యేయమని వారు తెలియజేశారు.



EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY PURAM MAHESHWAR PRINTED AT HARI HARA ART PRINTERS, H.NO. 6-185, TOOPRAN, DIST. MEDAK, TELANGANA-502036. AND PUBLISHED AT H.NO. 4-50/18, KALLAKAL, VILL-KALLAKAL,(PO), KALLAKAL, (M) MANOHARABAD, DIST, MEDAK, TELANGANA-502036,
EDITOR: PURAM MAHESHWAR. RNI NO : TELTEL/2007/18184, CELL : 8008609999